




మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరికాదు : వైసిపి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :నెల్లూరులోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో 46వ డివిజన్ కార్పొరేటర్ మరియు వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు ఉమా మహేష్ ఆధ్వర్యంలో శనివారం ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరవగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అనంతరం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంతంలో పలు వాణిజ్య దుకాణాలను వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన కోటి సంతకాల ఉద్యమాల కార్యచరణను తెలియజేసి ప్రజల నుండి సంతకాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పర్వత రడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. నాయకులకు కార్యకర్తలకు రాబోయే అన్ని రోజులు మంచి రోజులేనన్నారు. 46వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'టెట్' నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి

ప్రజాశక్తి-నెల్లూరు
సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు 'టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్' (టెట్) నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసింది. శనివారం ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని విద్యాశాఖ అధికారికి ఫ్యాప్టో చైర్మన్ కంచర్ల మధుసూధనరావు, సెక్రటరీ జనరల్ షేక్ జావీద్‌ల ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యా యులు కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం అమలులోకి రాకముందు నుంచి విద్యాశాఖలో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. ఆర్‌టిఈ చట్టం, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలను అనుసరించి న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చిందన్నారు. రాజ్యాంగంలోని అధికరణ 142ను అనుసరించి న్యాయస్థానం విడుదల చేసిన తీర్పు తేది నాటికి 5 ఏళ్ల కంటే తక్కువ సర్వీసు ఉన్న ఉపాధ్యాయుల సర్వీసులో కొనసాగవచ్చు. 5 ఏళ్ల కంటే తక్కువ సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతి కావాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి తీర్పు ఇచ్చిందన్నారు. 5 ఏళ్ల కంటే ఎక్కువ సర్వీస్ ఉంటే వారందరూ రెండు సంవత్సరాల లోపు టెట్ పరీక్ష ఉత్తీర్ణత పొందాలని ప్రకటించిందన్నారు. 2009లో అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి 2011లో ఎపి ప్రభుత్వం విడుదల చేసిన 51వ జివోను అనుసరించి సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. టెట్ వల్ల ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యం పెరిగే అవకాశం లేదన్నారు. న్యాయస్థానం విడుదల తీర్పును సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని తమిళనాడు, తెలంగాణ, రాజస్థాన్, వంటి రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు రివ్యూపిటీష్ దాఖలు చేశాయన్నారు. ఏపి ప్రభుత్వం సైతం రివ్యూ పిటీషన్ దాఖలు చేయాలని ఫ్యాప్టో డిమాండ్ చేసింది. ఈ సమస్యపై పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కో చైర్మన్ పి. మురళీకృష్ణ, మాసా ప్రసాద్, పి.మాధవరావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ వి.వి.శేషులు, కె,నరసింహం, సిహెచ్ హజరత్, ఎం.పిచ్చిబాబు జి.శ్రీనివాసులు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'మాతూరు' సేవలు చిరస్మరణీయం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్


మాతూరు శ్రీనివాసులురెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరుకు చెందిన సిపిఎం పూర్వ నాయకులు మాతూరు శ్రీనివాసులురెడ్డి (60) గుండెపోటుతో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కారదర్శి మూలం రమేష్ , ఇతర సిపిఎం నాయకులు శనివారం విడవలూరు చేరుకున్నారు. మాతూరు శ్రీనివాసులురెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ మాతూరు శ్రీనివాసులు రెడ్డి అకాల మరణం విద్యార్థి, రైతు ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఆయన తొలుత సిపిఎం అనుబంధ విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. అనంతరం రైతు ఉద్యమాల్లోనూ చురుగ్గా పనిచేశారని గుర్తు చేశారు. సిపిఎంలోనూ ఆయన చూపిన నిబద్ధత, సేవాభావం చిరస్మరణీయమని పేర్కొన్నారు. శ్రీనివాసులరెడ్డి మృతికి సిపిఎం జిల్లా కమిటీ తరపున సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతూరు శ్రీనివాసులురెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మాతూరుకు నివాళి అర్పించివారిలో సిపిఎం సీనియర్ నాయకురాలు జక్కా శేషమ్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాబురెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.



శ్రీనివాసులురెడ్డి అంతిమయాత్రలో జోహార్లు అర్పిస్తున్న ఎస్ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు

విద్యార్థి ఉద్యమంలో 'మాతూరు' సమరశీల పాత్ర

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'విఎస్ఆర్' సంతాపం

మాతూరు శ్రీనివాసులు రెడ్డి ఆకస్మిక మతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు, విడవలూరు విద్యార్థి ఉద్యమంలో ఎంతో సమశీలంగా పనిచేశాడని కొనియాడారు. తనతో వ్యక్తిగతంగా ఉన్న అనుబంధాన్ని శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు
రూరల్ నియోజకవర్గం పరిధిలోని 23 వ డివిజన్ ప్రాంతంలోని సుందరయ్య కాలనీలో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి". గోను .చైతన్య , "డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు డి .సుబ్రహ్మణ్యం ,"సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు" ఒంగోలు సుధీర్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఒంగోలు సుధీర్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ1980 పంజాబ్ రాష్ట్రంలోని లుత్యాన అనే నగరంలో ఆవిర్భావం జరిగిందని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ ఆవిర్భవించిన నాటి నుంచి స్థానికంగా ఉండే ప్రజా సమస్యల పట్ల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. నగరంలో పలు సమస్యలపై పోరాటాలు నిర్వహించి అల్లరి మూకల ఆగడాలను ఆటకటిస్తున్న గోను చలపతి, మేకల చెంచయ్యలు కిరాయి గుండాల చేతిలో మరణించారన్నారు. నేటి తరం డివైఎఫ్ఐ కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి సమాఖ్య పేరుప్రతిష్టలను పెంపొందించిన నాడే మరణించిన డివైఎఫ్ఐ నాయకులకు మనం అర్పించే ఘన నివాళి అన్నారు. యువజన ఉద్యమాల స్ఫూర్తి పతాకం ఉద్యమ స్ఫూర్తిని రగిలించే అరుణ పతాకం యువత అనుకుంటే దేశ రాజకీయాలను మార్చే శక్తి యువశక్తి అని చెప్పడం జరిగింది డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి గోను చైతన్య మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980లో భగత్ సింగ్ 7మందితో కమిటీ ఏర్పాటు చేశారని తెలియజేశారు. యువకులను సన్మార్గంలో నడిపించేందుకు డివైఎఫ్ఐ ఉపయోగపడుతుందన్నారు. నేడు జరిగే 21 వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని యువతకు పిలుపు నిచ్చారు. సిపిఎం సభ్యులు చిన్నయ్య, వెంకటసుబ్బయ్య, మదన్, కార్యకర్తలు సాయి, మిధున్ చందు, కిషోర్, మణి పాల్గొన్నారు.



డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

3న జక్కా వెంకయ్య భవనం ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో ఈ నెల 3వ తేదీన జక్కా వెంకన్న భవనం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా, మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్యలు శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ భూ పోరాట రథసారథి కామ్రేడ్ జక్కా వెంకన్న తోటపల్లి గూడూరు మండలంలోని పలు గ్రామాలలో పేద ప్రజలకు భూములు పంచాలని చేపట్టిన భూ పోరాటాలకు జక్కా వెంకన్న సారధ్యం వహించారన్నారు. ఈ పోరాటంలో పేద ప్రజల పక్షాన నిలబడి యాదగిరి, చింగీషాలు సారాయి ఉద్యమంలో అమరులైన, వెలిచర్ల నారాయణ తదితరులు సిపిఎం పోరాటాలలో అమరుల య్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో 3వ తేదీ ఉదయం 10 గంటలకు వెంకన్నపాలెం గ్రామం లో గతంలో నిర్మించిన వెంకన్న భవనాన్ని పునః ప్రారంభోత్సవం చేస్తున్నట్లు వారు చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ వీ వీ ప్రసాద్, ల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, వెంకన్నపాలెం సిపిఎం నాయకులు చింతా రామసుబ్బయ్య తదితరులు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలి

ప్రజాశక్తి-కందుకూరు : విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని మండల విద్యాధికారి ఎంయస్‌కె శర్మ అన్నారు. శనివారం నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్లో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి శర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ సాంకేతిక భావాలను పెంపొందించుటకు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాన్ని కొనియాడారు. నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి మాట్లాడారు. అనేక విభిన్నమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ యాజమాన్యం వి.మ్రెడ్డి, కరణం శ్రీనివాసరావు ఉన్నారు.

కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు :మొంథా తుపాన్ కారణంగా నిరాశ్రయులైనటువంటి కందుకూరు ప్రజలకు రిలీఫ్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి తగిన సౌకర్యములు ఏర్పాటు చేసినందుకు గానూ సిఎం నారా చంద్రబాబు నాయుడు కందుకూరు మునిసిపల్ కమీషనర్ కె. అనూషని బెస్ట్ ఎంప్లాయ్ అవార్డుకు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెను కందుకూరు పురపాలక సంఘ సిబ్బంది సన్మానించారు.

స్థలం ఆక్రమణపై ఆవేదన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కోడూరు గ్రామానికి చెందిన వేట వెంకట రమణయ్యకు చెందిన ఇంటి నివేశన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వేట సీన య్య అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని బాధితుడు వెంకట రమణయ్య దంతపలు ఆవేదన వ్యక్తం చేశారు. శీనయ్య దురాక్రమణపై అటు అధికారులు, ఇటు పోలీసులకు ఫి ర్యాదు చేశారు. శీనయ్యకి చెన్న పల్లెపాలెం టీడీపీ నాయకుడు మద్దతుగా నిలవబట్టే పోలీసులు, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవ డం లేదని బాధితులు వెంకట రమణయ్య దంపతులు ఆరోపించారు. ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు వెంకట రమణయ్య దంపతులు విజ్ఞప్తి చేస్తున్నారు

విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలి

ప్రజాశక్తి - ఉలవపాడు :విద్యార్థుల మానసిక వికాసానికి మంచి ప్రవర్తనే ప్రధాన కారణమని జిల్లా మానసిక ఆరోగ్య నిపుణురాలు కసుకుర్తి మేరీ సుజన తెలిపారు. ఉలవపాడు మండలం కరేడు లోని కే.జీ.బీ.వీ పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో జరిగిన వర్క్ షాప్ లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.వఎబ మాట్లాడుతూ, మంచి మూర్తిమత్వం, ఆహారపు అలవాట్లు స్వీయ క్రమశిక్షణ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సింధూ, ఉపాధ్యాయులు, %ణజవీ౦% కౌన్సిలర్ కసుకుర్తి మేరీ సుజన పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఘనంగా ప్రమణాస్వీకారోత్సవం

ప్రజాశక్తి - ఉలవపాడు : మన్నేటికోట లోని అమరలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారంజరిగింది.మన్నేటికోట గ్రామ సర్పంచ్ పులివర్తి.బసవ నాయుడు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వీ. రంగరాజు సమక్షంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గా వీరగంధం వెంకట సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా దేవినేని రంగారావు, గొత్తుల కష్ణయ్య, మల్లవరపుగోపి, వాసిపల్లి వెంకయ్య, గోత్తుల శ్రావణి, కొండరాజు పద్మ , నాలం అలేఖ్య, లు ప్రమాణస్వీకారం చేశారు.

7న 'ఎటిఎస్' సెంటర్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 7న ముత్తుకూరు మండలం కప్పల దోరువు వద్ద జరిగే ఏ టి ఎస్ సెంటర్ వద్ద 24 గంటల ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం ఆటో కార్మిక సంఘాలకు, ఆటో కార్మికులకు పిలుపు నిచ్చింది. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఆటో కార్మిక సంఘం విలేకర్ల సమావేశం నిర్వహించింది జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు కోలగట్ల సురేష్, కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు కలిగించే ముత్తుకూరు మండలం కప్పలదొరువు వద్ద ఏర్పాటుచేసిన ప్రైవేట్ ఏ టి ఎస్ సెంటర్ ను రద్దు చేయాలని, దళారుల జేబులు నింపే ప్రైవేటు దోపిడీని అరికట్టాలని పాత పద్ధతి లోనే ఆర్టీవో కార్యాలయంలోనే ప్రభుత్వ ఆధీనంలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా జరుగుతుందన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాబురావు, పెంచలయ్య, లవణ్ కుమార్, రవీంద్ర, విజయ్ దయాసాగర్, జహీర్, లక్ష్మీపతి,అశోక్,కొర్రా హరి పాల్గొన్నారు



రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : కాకాణి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్
మొంథా తుపాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కాకాణజ గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక డైకాస్ రోడ్డులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. తమ నాయకుడు అధికారం లేకపోయినా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులు, ప్రజల గురించి ప్రతి జిల్లా నాయకులతో సమీక్ష నిర్వహించి వారికి తోడుగా ఉండాలని సూచించారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు లోకేష్ లు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోనేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న కాకాణి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం
శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావులి తెలిపారు. శనివారం ఉదయం ఆయన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాటిలో భాగంగా రూ. 8 లక్షల నిధులతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం, రూ. 7 లక్షల వ్యయంతో కొత్త టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు అనంతరం అన్నదాన ప్రసాద భవనంలో భక్తులకు అందుతున్న అన్న ప్రసాదాలను పరిశీలించి, వాటి నాణ్యత విషయం గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తొలుత ఆలయ దిగువ భాగంలో దేవస్థానం రూముల వద్ద ఆలయ అధికారులతో కలిసి మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు, చెరువుపల్లి మాల్యాద్రి, మన్నం మాధవరావు, కామినేని అశోక్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాట నుంచి సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సచివాలయం సిబ్బంది క్రమం తప్పకుండా ప్రతి నెల 1 తేదీ "పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పందలపాడు గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త రేపూరి శశికళ తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు స్వయంగా తన చేతులతో లబ్ధిదారులకు అందించడం చాలా సంతప్తినిస్తోందని సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్ర గ్రామమైన తోటపల్లిగూడూరులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), కొణతం రఘుబాబు, ముత్యాలు శ్రీనివాసులు, చావా కోటయ్య నాయుడు, చింతా సీతారామయ్య ఉన్నారు.


వలేటివారిపాలెం మండలంలో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.అనంతరం పింఛణ్లు పంపిణీ చేశారు.ఎంపీడీవో వై శంకర్రావు, ఈవోపీఆర్డి నారాయణ, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, చెరువుపల్లి మాల్యాద్రి, ప్రగడ శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఉన్నారు.

'అమరజీవి'కి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ౦ సీఐ షేక్ అన్వర్ భాష, పట్టణ ఎస్ఐ శివ నాగరాజు తో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో.. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పొట్టి శ్రీరాములుని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కందగడ్డ వెంకటేశ్వర్లు, రాష్ట్ర బూత్ కమిటీ గణేషం. గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీమల వెంకటరాజా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వి కోటేశ్వరరావు ఉన్నారు.

ఉలవపాడు :రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలు చేసి ఘనంగా నివాళులర్పించారు.ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాపనపల్లి. సుబ్రహ్మణ్యం, సెక్రటరీ పొన్నూరు. రామాంజనేయులు, ట్రెజరర్ అర్జున్ కుమార్, జాయింట్ ట్రెజరర్ దివ్యానందగుప్త, కమిటీ సభ్యులు ఉన్నారు.

కళాకారుడు 'డ్యాన్సర్ బాబు' మృతి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజానాట్యమండలిలో చురుగ్గా పనిచేస్తూ, అనేక కళారూపాలను ప్రదర్శించిన 'డ్యాన్సర్ బాబు' గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ప్రజానాట్యమండలి జిల్లా మాజీ సహాయకార్యదర్శిగా పనిచేసిన బాబు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ, జిల్లా ప్రజానాట్యమండలి కమిటీ డ్యాన్సర్ బాబు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆధ్వర్యంలో పలువురు జిల్లా కమిటీ సభ్యులు బాబు మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరపు శేషయ్య ఆధ్వర్యంలో పలువురు ప్రజానాట్యమండలి సభ్యులు బాబు మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నాయకులు మాట్లాడు తూ నెల్లూరు బాబు (డ్యాన్సర్ బాబు) 2000 సంవత్సరం నుండి 2020 వరకు కళాకా రుడుగా ప్రజా నాట్యమండలిలో ఎంతో చురుగ్గా పనిచేశారన్నారు. తెలుగువెలుగు,లాంటి అనేక కళారూపాలు ప్రదర్శించారు. నగరంలో సంతపేటలో ఒక నాటిక దళాన్ని పాటల దళాన్ని ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి ప్రదర్శనలు ఇచ్చేవారన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. నాయకులు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరపు శేషయ్య నగర అధ్యక్షులు బొమ్మ శ్రీధర్, కెవిపిఎస్ ఆలూరు తిరుపాలు సీనియర్ నాయకులు విజయ్ కుమార్ పిట్ల సూర్యనారాయణ, నకనమ్ గంగాధరం, విందురు నారాయణ తదితరులు పాల్గొని ఆయనకి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


డ్యాన్సర్ బాబు భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రైతులను ఆదుకోవాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు :మొంథా తుపాన్ వల్ల నియోజకవర్గంలో భారీ వర్షం నమోదైందని, దీని ప్రభావం వల్ల నియోజకవర్గ రైతాంగం తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో వారిని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. కందుకూరు వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు రైతుల పక్షాన నిలబడాలని నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలన్నారు. రహదారులను వెనువెంటనే పునరుద్ధరించి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూతు కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి, జిల్లా నాయకులు కూరపాటి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు వెంకట్రావు, రమేషు నర్సారెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

వ్యాపారులపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూర కు చెందిన కొందరు ఇసుక వ్యాపారులపై గుళ్ళ పాలెం కి చెందిన 20 మంది మహిళ కూలీలు గుడ్లూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. తమ అనుమతి లేకుండా ఎవరికి ఇసక లోడు చేయరాదని బెదిరించినట్లు మహిళ కూలీలు ఫిర్యాదులో పేర్కొన్నారు గొల్లపాలెం దగ్గర ఉన్న మన్నేరు నుంచి ట్రాక్టర్లు కి ఇసుక లోడ్ చేసినందుకు ఒక్కొక్క లోడికి 500 రూపాయలు కూలి చెల్లిస్తారని ట్రాక్టరు యజమానులు ఇచ్చే కూలి డబ్బులతో జీవనం సాగిస్తున్నామని.. గుడ్లూరు కు చెందిన కొందరు ఇసుక వ్యాపారులు మమ్మల్ని బెదిరించడం వలన మా జీవనం పోతుందని మహిళ కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసిపి నేత విష్ణుమోహన్‌రెడ్డికి మాతృ వియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మండలం వరిగొండ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డికి మృాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి విజయలక్ష్మి (72) అనారోగ్య కారణం వల్ల శనివారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విజయలక్ష్మిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఓ కార్పొరేట్ హస్పెటల్ లో చేర్చారు.ఆమె ఆరోగ్యం కుదుట పడకపోగా మరిం తగా విషమించడంతో మృతిచెందారు. విజయలక్ష్మి భౌతికకాయాన్ని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులుకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విజయ లక్ష్మి భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళి అర్పించినవారిలో ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండల వైసీపీ నాయకులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు ప్రసాద్, ఇసనాక రమేష్ రెడ్డి, కావల్ రెడ్డి రంగారెడ్డి, టిడిపి నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), శ్రీ జ్వాలాముఖి ఆలయ ఛైర్పర్సన్ రాజేశ్వరి దంపతులు తదితరులు ఉన్నారు.


విజయలక్ష్మి భౌతికకాయయం వద్ద నివాళి అర్పిస్తున్న కాకాణి

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు :ఈనెల 26 జరిగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి వ్యాస రచన, వక్తత్వం, క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కందుకూరు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వ, క్విట్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం ఎం నరసింహమూర్తి మాట్లాడారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు :తుపాన్ కారణంగా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ అలగాయపాలెం పరిసర ప్రాంతాలలో దెబ్బతిన్న చామ గడ్డ పంటను శనివారం వైసిపి ఇన్‌చార్జి మధుసూదన్ యాదవ్ పరిశీలించారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం. పోతురాజు, ఎంపీపీ వాయుల మంగమ్మ, బ్రహ్మయ్య ,చంద్రశేఖర్, నవీన్ యాదవ్ సయ్యద్ ఫజలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి మూలకారణమైన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువరానిదని, ఆయనను స్మరించుకుంటూ శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి బొమ్మల కోటేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు కె.బాబు, ఎస్.కె.షాహేల, వి.శివశంకర్, ఎస్.డి. ఫయిజ్, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు పాత బస్టాండ్ సెంటర్‌లో ఆంధ్ర రాష్ట్ర దినోత్సవ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రం ఏర్పడడానికి ముఖ్య కారకులైన ఆయన త్యాగ చరిత్రను ప్రజలందరికి తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ దాత గంగిశెట్టి కుటుంబీకులు హజరత్తయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటును చేయాలని తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ డిప్యూటీ తహశీల్దార్ షేక్ షాజియాకు వినతి పత్రాన్ని సమర్పించారు. పెన్షనర్స్ అసోసియేషన్ తరఫున శాసనసభ్యులైనా కాకర్ల సురేష్‌కు కూడా వినతిపత్రాన్ని పంపడం జరిగిందని కాబట్టి ఎంఎల్‌ఎ వెంటనే స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లి ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ప్రయత్నం చేసి సాధించాలన్నారు. కార్యక్రమంలో తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా, ప్రధాన కార్యదర్శి షేక్.నజీర్ బాషా, కోశాధికారి షేక్.అబ్దుల్ రషీద్, జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్.దస్తగిరి అహ్మద్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు చెన్నకేశవులు పాల్గొన్నారు.

ముగిసిన పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో 2024-25 పొగాకు పంటకాలానికి సంబంధించి పొగాకు వేలం ప్రక్రియ శనివారం ముగిసిందని వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. 2024 -25 పంట కాలానికి 2081మంది రైతులు పొగాకు బోర్డులో లైసెన్స్ రెవెన్యూవల్ చేసుకోగా.. 7.47 మిలియన్ కిలోల పంట పండించడానికి అనుమతి ఇవ్వగా 10.27 మిలియన్ కిలోలు ఉత్పత్తి చేశారు. 10.27 మిలియన్ కిలోలు పొగాకు వేలం శనివారంతో ముగిసింది. ఈ పంట కాలం సరాసరి ధర రూ.219. 62 కాగా ఈ సంవత్సరం వేలంలో 27 కంపెనీలు వేలం ప్రక్రియలో పాల్గొన్నాయి. అధిక ధర రూ.345లు కాగా అత్యల్ప ధర రూ.60గా నమోదు అయింది. ఈ పంట కాలానికి రూ.226 కోట్ల రైతుల ఖాతాలో జమయ్యాయని ఆయన తెలియజేశారు. ఈ పంట కాలంలో రైతులు పొగాకు అనుమతి ఇచ్చిన పంటకన్నా చాలా అధికంగా పంట పండించారని, ఇది డి.సి.పల్లి పొగాకు వేలం కేంద్రంలో అత్యధికమని, పొగాకు పంట తగ్గించుకుంటే ఎక్కువ డిమాండ్ ఉండి మంచి లాభాలు వస్తాయన్నారు. వచ్చే పంట కాలానికి పొగాకు బోర్డ్ ఒక బ్యారెన్‌కు 3655 కిలోలు ఉత్పత్తికి అనుమతించిందని, ప్రతి పొగాకు రైతు ఇచ్చిన పరిమితికి లోబడే నాణ్యమైన పొగాకు పండించాలన్నారు. రైతులు పొగాకు పరిమితికి లోబడే నాణ్యమైన పొగాకు పండించడం వల్ల లాభాలు వస్తాయని తెలియజేశారు.

పలుచోట్ల కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి.విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎ.ఎస్.పేట గ్రామ పంచాయతీ షపాబావి సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకటరమేష్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్.సంధాని భాషా, జిల్లా ఆర్‌టిఐ వింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్.ఖాదర్ భాషా, మండల ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్.మహ్మద్ ఖాసిం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.జాకీర్ భాషా, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రంలో వైద్య కళాశాలలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమని 3వ తేదీ వరకు బోగోలు వైసిపి కార్యాలయంలో నిర్వహించబడుతుందని, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల్ల కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్‌ఎ, వైసిపి కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమానికి వైసిపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొంటారని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మరణించిన వారి కర్మకాండల నిమిత్తం రూ.10 వేల నగదు దాతృత్వం అందజేశారు. మృతుల కుటుంబాలను పరోక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.లక్ష - దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా అలాంటి కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని కంచి పరమేశ్వర రెడ్డి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్‌కు ఎంపికైన కావలి శ్రీ చైతన్య విద్యార్థులు



ప్రజాశక్తి-కావలి : ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా పెదవేగిలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-19 అథ్లెటిక్స్ విభాగంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, హేమర్త్రోలో బాలికల విభాగంలో సి.హెచ్. లక్ష్మి ప్రియ ప్రథమ స్థానం, పీ.వీ.లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం సాధించి జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో పోలోవాల్ట్‌లో ఎన్.రాజేంద్ర తృతీయ స్థానం, హేమర్త్రోలో ఎం హేమంత్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, కళాశాల డైరెక్టర్లు పి.వి.ఎస్. ప్రసాద్, మట్టా కొండయ్య, శివరామిరెడ్డి, కళాశాల గౌరవసలహాదారు నందనవనం మధుసూదనరావు, కళాశాల ప్రిన్సిపల్ టీ.వీ.లుకోథర్‌లు పాల్గొని విద్యార్థులను ఘనంగా అభినందించి సత్కరించారు. వీరికి పాఠశాల స్థాయి నుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందించిన గవర్నమెంట్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కె.జీవన్‌కుమార్‌కు అలాగే కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

గంబూషియా చేపలు విడుదల

ప్రజాశక్తి-ఉదయగిరి : కీటక జనిత వ్యాధుల నియంత్రణ కోసం గంబూషియా చేపలను స్థానిక సబ్ యూనిట్ సిబ్బంది విడుదల చేశారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా పర్మినెంట్ వాటర్ బాడీస్‌లో జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ ఆదేశాల మేరకు ఉదయగిరి సబ్ యూనిట్ పరిధిలో గుర్తించబడిన 6 ప్రదేశాలలో గంబూషియా చేపలను విడుదల చేశామన్నారు. లార్వా దశలోనే దోమలను అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా అధికారి షేక్.గాజుల నౌషాద్ బాబు, గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సిహెచ్‌ఒ శివకుమారి, హెచ్‌ఇఒ వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్‌ఎస్ చెన్నయ్య, ఎంపిహెచ్‌ఎ శ్రీనివాసులు, మన్సూర్ అలీ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

భూసమస్యలపై సిపిఎం పోరాటం

ప్రజాశక్తి-మర్రిపాడు

భూ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పేర్కొన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం సిపిఎం భూసమస్యలపై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు ఆఫీసుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగి డబ్బులు పోగొట్టుకున్న పని జరగక నిరుత్సాహంతో ఉన్నారన్నారు. 3వ తేదీన ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట భూ సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యలపై గతంలో నెల్లూరు వరకు పాదయాత్ర చేశామన్నారు. వారసత్వ రిజిస్టర్ వరంగా వచ్చిన భూమిని చుక్కల పేరుతో రద్దు చేశారు. సిపిఎం పోరాటం వలన కొంత భూమిని రికార్డు చేసి వేలాది ఎకరాలను ప్రభుత్వం వద్ద ఉంచుకుందన్నారు. గతంలో సొసైటీల కింద ఉండి ప్రజలు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చేసుకుంటున్నా సిజెఎఫ్ఎస్ భూములను రద్దుచేసి అసైన్డ్ కింద మార్చి ఇస్తామని చెప్పి రద్దు చేసిన తర్వాత పలుకుబడి కలిగిన కొందరికి మాత్రమే ఇచ్చారన్నారు. గత ప్రభుత్వంలో విడతల వారీగా ఇచ్చిన భూములను అనేకమందికి రికార్డుల్లో నమోదు చేయక హద్దులు చూపించక ఆఫీసుల చుట్టూ రైతులు తిరుగుతుంటే రిజిస్టర్, రికార్డులు లేవు అనడం ఎంతవరకు సమంజసమన్నారు. భూమి లేని పేదలు అనేక సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్న రికార్డు సరి చేయక సాగుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. హక్కులు కలిగినటువంటి భూములను ఎప్పుడు ఎవరిపేరు మీదకు మారుస్తారోనని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు. అలా అనేక గ్రామాల్లో రైతుల భూములను రికార్డుల్లో మార్పు చేర్పులు, మర్దర్లు జరిగి కేసుల వల్ల కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఏ గ్రామంలో ఏం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారన్నారు. భూ సమస్యలపై సోమవారం నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక నిరసనలు తెలియజేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. చుక్కల పేరుతో రికార్డుల నుండి తొలగించిన భూములను తిరిగి సాగుదారుల పేర్ల మీదనే రికార్డు చేయాలన్నారు. రద్దు చేసిన సిజెఎఫ్ఎస్ భూములను అనుభవదారులకే డిపోరం పట్టాలు ఇవ్వాలని, గతంలో ప్రభుత్వం విడతల వారీగా పంపిణీ చేసిన భూములకు హద్దులు చూపించి వీ లిస్టులో చేర్చి సాగుకు అవకాశం కల్పించాలన్నారు. రెవెన్యూ కార్యాలయంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, రైతుసంఘం మండల అధ్యక్షులు పోలిరెడ్డి, కార్యదర్శి బొల్లపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలం లోని దామర మడుగు గ్రామంలో ఆజాద్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15వ తేదీన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొన్న వారికి శనివారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముందుగా డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం, శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనేందుకు ఎప్పుడూ ముందుండాలన్నారు. అప్పుడే వారిలో మంచి చేతిరాత తెలివితేటలు పెరుగుతాయని ఉపయోగపడుతాయన్నారు. తాను



బహుమతులు ప్రదానం చేస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వర్లు

కూడా ప్రభుత్వ స్కూల్లో చదువుకునే ఉన్నత స్థానాలకు చేరుకోగలిగానని అన్నారు. ఆజాద్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులలో ప్రోత్సహించేందుకు ఆజాద్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువులలో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ షేక్ సిరాజ్, ఉపాధ్యాయులు, ఆజాద్ జిల్లా ఉపాధ్యక్షులు జానీభాషా, మండల కార్యదర్శి షేక్ మునీర్ బాషా, మండల అధ్యక్షుడు షేక్ జకీయ మండల కమిటీ సభ్యులు గయాజ్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల పొదల్లో పసికందు

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు పట్టణంలో జరిగిన హృదయ విదారక ఘటన మానవత్వాన్ని చెరగని మచ్చగా నిలిచింది. సాయిబాబా గుడి సమీపంలోని ఆర్కే పెట్రోల్ బంక్ వద్ద, ఆర్‌టిసి బస్టాండ్‌లోని ముళ్లపొదల్లో తాజాగా పుట్టిన ఆడ శిశువును నిర్దయగా వదిలేసి వెళ్లిపోయిన ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. శనివారం ఉదయం అక్కడికక్కడ వెళుతున్న వ్యక్తులు ముళ్ళ పొదల్లో కదలికలు గమనించారు. దగ్గరగా వెళ్లి చూసే సరికి రక్తపు మరకలు ఆరని నూతన శిశువు కనిపించడంతో వెంటనే పోలీసులు, శిశుసంక్షేమ అధికారులకు సమాచారం అందించారు. క్షణాల వ్యవధిలో అక్కడికి చేరుకున్న బృందం పాపను జాగ్రత్తగా బయటకు తీయగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ ప్రాణాపాయం తప్పింది. పాపను కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. పాపను తీసుకువచ్చిన సమయమే ఆమెకు ప్రస్తుతం పూర్తిగా ఆరోగ్యంగా ఉంది అని వైద్యులు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేన సుజన్ మాట్లాడుతూ పాపకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించామన్నారు. దత్తత ప్రక్రియ కోసం ఇప్పటికే జిల్లాలో 7 కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయని, చట్టపరమైన ప్రక్రియలు పూర్తయ్యాక పాపను సురక్షిత చేతుల్లోకి అప్పగిస్తామని తెలిపారు. పాపను రక్షించడంలో సిఐ సుధాకర్ రెడ్డి, ట్రైనీ ఎస్‌ఐ పట్టపు అనూష, సిడిపిఒ శారద, డిసిపిఒ సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించారు. తక్షణ స్పందనతోశిశువు ప్రాణం కాపాడినందుకుఅభినందనలు తెలియజేస్తున్నారు.

కావలి మున్సిపల్ కమిషనర్‌కు 'మొంథా సైక్లోన్ ఫైటర్' అవార్డు

ప్రజాశక్తి-కావలి



మొంథా తుపాన్ నేపథ్యంలో కావలి పురపాలక సంఘం ముందస్తుగా తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శనివారం సి.ఎం. క్యాంప్ ఆఫీస్‌లో కావలి పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ "మొంథా సైక్లోన్ ఫైటర్" అవార్డు తీసుకున్నారు. ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవడానికి మొంథా తుపాను కారణంగా ముందస్తు చర్యలు తీసుకోవడంలో సహకరించిన పురపాలక సంఘంలో ఉన్న అన్ని విభాగాల సిబ్బందికి, అన్ని సచివాలయాల వార్డు సెక్రటరీలకు, పురప్రజలకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.

వాటర్ ప్లాంట్లు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని కంపసముద్రం, బాట గ్రామాల్లో మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల అభివృద్ధికి తామెప్పుడూ అండగా ఉంటామన్నారు. ఎన్నికల సమయంలో ఎందరో మభ్యపెట్టే మాటలు చెబుతుంటారని, తాము అలా కాదని, చెప్పిన మాట మీద నిలబడుతామన్నారు. కంపసముద్రం, బాట గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్వంత నిధులు వెచ్చించి ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. తాను రాజ్యసభ సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధి కోసం ఎంతో తోడ్పాటునందించామన్నారు. మనప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్లాంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి పృథ్వీ రెడ్డి, వైసిపి మండలాధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి, సుబ్బారెడ్డి, సర్పంచులు వెంగయ్య, సంతోషమ్మ, సత్య, శ్రీనివాస్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గృహప్రవేశ వేడుకలకు ఎంపి బిఎంఆర్ హాజరు

ప్రజాశక్తి-అల్లూరు

మండల పరిధిలోని బలిజపాలెంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రామిశెట్టి కృష్ణ చైతన్య గృహప్రవేశానికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు హాజరై కృష్ణ చైతన్యకు, వారి సతీమణి భాగ్యలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. వారి గృహప్రవేశ వేడుకకు బీద మస్తాన్ రావు రావడంతో మా కుటుంబంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం వారి కుటుంబంతో పిల్లలతో ఫోటోలు దిగారు. కార్యక్రమంలో మునిరాజు, పలగాటి శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, తోట శ్రీహరి, దర్శకుంట వెంకయ్య, తోట శ్రీనివాసులు, గోళ్ళ ఆదాము, బిట్రగుంట కృష్ణ చైతన్య షేక్ నజీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో అధికారులు విచారణ

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండలంలోని నిర్వాసిత గ్రామం శంభుని తోపులోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రెండు సంవత్సరాలు క్రితం మనబడి నాడు-నేడు నిధులు సుమారు ఒక లక్ష తొమ్మిది వేల రూపాయలు ఖర్చు అవకతవకల పైన శనివారం ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య విచారణ చేపట్టారు. అప్పట్లో పనులు నిర్వహించిన కాంట్రాక్టర్‌కు ఈ మొత్తాన్ని టైల్స్ కొనుగోలుకు ఇచ్చారని ఇప్పటివరకు సరఫరా చేయలేదని పనులు చేయకపోవడంపై ఈ విచారణ ప్రభుత్వం చేసింది. అప్పట్లో పనిచేసిన హెడ్మాస్టర్ విజయలక్ష్మిని విచారణ అధికారి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విచారించారు. విచారణలో నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ నిధులపై సమాధానం చెప్పాలని రికార్డు సక్రమంగా తయారు చేసి అందజేయాలని ఆదేశించారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కావలి : అవినీతి వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు గన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి కోరారు. కావలి టౌన్‌లో జనతాపేట బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సింగంశెట్టి ప్రియాంక ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఆఫీసర్ ఆళ్ల వేమరాజ్, ఎ.ప్రేమ్ చందు వర్మ, అశోక్ తదితరులున్నారు.

జీతాలు చెల్లించాలని సిఎంకు వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :



కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్, పెండింగ్ జీతాలు చెల్లింపు సమస్యలపై సి.ఎం. నారా చంద్రబాబు నాయుడుకు కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడుకు వినతి అందజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల జెఎసి ఛైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో-ఛైర్మన్ కల్లూరి శ్రీనివాస్‌లు కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. సిఎంను కలిసిన వారిలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి ఛైర్మన్ కుమ్మరకుంట సురేష్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి కో-ఛైర్మన్ కల్లూరి శ్రీనివాస్ ఉన్నారు.

కల్వర్టులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి



ప్రధాన రహదారైన ఉదయగిరి - బండగానిపల్లి ఘాట్ రోడ్ నిర్మాణం గ్రామాల మధ్య ఉన్న వాగులపై కల్వర్టుల రవాణా రోడ్డు మార్గాలను ఏర్పాటు చేయాలని ఎపి రైతుసంఘం అవాజ్ కమిటీ నాయకులు గ్రామ ప్రజలతో ఆందోళన చేపట్టారు. శనివారం స్థానిక మండల పరిధిలోని బిజ్జంపల్లి సచివాలయం ఎదుట గ్రామ రైతులు ప్రజలతో ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆవాజ్ కమిటీ నాయకులునాయబ్ గ్రామస్తులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా ఉదయగిరి, బండగానిపల్లి ఘాట్ రోడ్ విపరీతంగా దెబ్బతిని గుంతలమై దర్శనమిస్తుందన్నారు. వెంటనే జిల్లా ఉన్నతి అధికారులు ఎంఎల్‌ఎ స్పందించి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు.



'జ్వాలా'ను పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి

'జ్వాలా'కు కాటంరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

సీనియర్ టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ తన అభిమాని "జ్వాలా సుబ్రహ్మణ్యం" కాలు సమస్యలతో డాక్టర్ రామస్వామి హాస్పిటల్‌లో కాలికి ఆపరేషన్ చేయించుకుని, చికిత్స తీసుకుంటున్న విషయం తెలిసి, మాజీ ఎం.ఎల్.ఎ., వైసిపి రాష్ట్ర సి.ఇ.ఒ. కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్‌కి వెళ్ళి, జ్వాలా సుబ్రహ్మణ్యంను పరామర్శించారు. డాక్టర్‌తో మాట్లాడి, వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట వైసిపి నాయకులు గోసల గోపాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో 'వసతి గృహాలు'


ప్రజాశక్తి-నెల్లూరు

నిరుపేద విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం సంక్షేమ (ఎస్‌టి, ఎస్‌సి, బిసి) హాస్టల్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ వసతి గృహాలు పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వసతి గృహాలకు సంబంధించిన గదుల శ్లాబులకు సంబంధించి పెచ్చులూడి పడిపోవడం. హాస్టల్ గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు తాగేందుకు అవసరమైన నీటిని బయట ప్రాంతాల నుంచి తీసుకొచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పిస్తుంది. మరుగుదొడ్లు సైతం దుర్గంధభరితమైన వాసనలు వెదజల్లుతూ అంటువ్యాధులు ప్రభలేందుకు కారణమౌతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వసతి గృహాలల్లో నెలకొని ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

వీక్షణం

సోమశిల ప్రాజెక్టు నుంచి పెన్నానదికి ఇరిగేషన్ శాఖ అధికారులు నీరు విడుదల చేయడం, వర్షాలు కారణంగా పొట్టేపాళెం ప్రాంతంలోని కలుజు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ కారణంగా ప్రజలు, ఆ మార్గం నుంచి ప్రయాణం చేస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతుందన్నారు. రహదారులు సైతం అధ్వానంగా తయారై ఉన్నాయి. కొన్ని గ్రామీణ ప్రాంతాలల్లో ప్రయాణించే ఆర్‌టిసి బస్సులు సైతం అదుపు తప్పి ప్రమాదానికి గురౌతున్నాయి. ఇసుకాసురులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పెన్నానది నుంచి ఇసుకను తరలించేందుకు వినియోగిస్తున్న ఓ భారీ బోటు పెన్నానదిలో ప్రవహిస్తున్న నీటి ఉధృతికి సంగం బ్యారేజీ వైపు కొట్టుకొచ్చింది. ఈ ప్రమాదాన్ని సరైన సమయంలో గుర్తించడం వల్ల ఆ బోటును బ్యారేజీ వైపు వెళ్లకుండా నియంత్రించి ఒడ్డుకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదాన్ని గుర్తించడంలో అధికారులు, ప్రజలు వైఫల్యం చెంది ఉంటే సంగం బ్యారేజీ దెబ్బతినడంతో పెను ప్రమాదం వాటిల్లి ఉండేది. ఈ ప్రమాదాన్ని నియంత్రించడంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల సుప్రీం కోర్టు విడుదల చేసిన తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానంలో రిట్ పిటీష్ దాఖలు చేయాలని, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు 'టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్' (టెట్) నుంచి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిమాండ్ చేస్తుంది. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేసింది. నవంబర్ 7వ తేదీన ముత్తుకూరు మండలం కప్పల దోరువు వద్ద జరిగే ఎటిఎస్ సెంటర్ వద్ద 24 గంటల ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం ఆటో కార్మిక సంఘాలకు, ఆటో కార్మికులకు పిలుపు నిచ్చింది. ఆటో, రవాణారంగ కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు కలిగించే ముత్తుకూరు మండలం కప్పలదొరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రయివేట్ ఎటిఎస్ సెంటర్‌ను రద్దు చేయాలని, దళారుల జేబులు నింపే ప్రయివేటు దోపిడీని అరికట్టాలని పాత పద్ధతిలోనే ఆర్‌టిఒ కార్యాలయంలోనే ప్రభుత్వ ఆధీనంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పింఛన్లు అందజేసిన కలెక్టర్



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి జరిగిన ఎన్‌టిఆర్ సామాజిక భరోసా పింఛన్ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా పాల్గొన్నారు. గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, దివ్యాంగులకు ఐదుగురుకి పింఛన్లు పంపిణీ చేశారు. కలెక్టర్‌వెంట తహశీల్దార్ రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఓ వృద్ధుడు నడవలేని స్థితిలో ఉన్నానని, మూడు చక్రాల వాహనం కావాలని అడుగగా అందిస్తామన్నారు. ఇద్దరు వృద్ధ మహిళలు పెన్షన్ కావాలని అడుగగా వారి దగ్గర ఆధారాలు తీసుకొని పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్, ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఆత్మకూరు మున్సిపాలిటీ 9వ వార్డ్ పరిధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్స్ కార్యక్రమంలో ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తోట సందీప్, టిడిపి మహిళా నాయకురాలు సుమతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని తిమ్మసముద్రం పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అవ్వ తాతలకు, ఇతర వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ గ్రామకమిటీ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : అర్హత ఉన్న ప్రతిఒక్కరిరి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ను ప్రభుత్వం అందిస్తుందని టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట



బిట్రగుంటలో..

పంచాయతీ -2, కొత్తూరు గ్రామంలో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని, కావలి ఎంఎల్‌ఎ దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి సూచించారని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్నా కూడా వారి పార్టీ వారికి మాత్రమే పెన్షన్ అందించారని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు, కొత్తూరు టిడిపి నాయకులు, విశ్వనాథరావుపేట పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. కోవూరుపల్లి పంచాయతీలో శనివారం 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి, నాటకరాని రంగయ్య, నాటకరాని సీనయ్య, నాటకరాని భాస్కర్, బూత్ కన్వీనర్ శేషగిరి వారి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శ్యాంసుందర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.